క్లుప్తంగా

నేడు ఎంపీ, ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ రాక

కమలాపురం : స్థానిక పాత బస్టాండులో నూతనంగా నిర్మించే ఆర్టీసీ బస్టాండుకు భూమి పూజ కార్యక్రమానికి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి హాజరు కానున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

'నేడు గడప గడపకు మన ప్రభుత్వం'

పెండ్లిమర్రి : మండలంలోని మొయిళ్లకాల్వ గ్రామ సచివాలయం పరిధిలోని మొయిళ్లకాల్వ, ఎస్.రామాపురం, అయ్యవారుపల్లె గ్రామాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ అల్తాఫ్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి హాజరవుతారన్నారు. ప్రజాప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.

రేపు ప్రముఖ వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో ఆదివారం ప్రముఖ వైద్య నిపుణులు రానున్నట్లు ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ప్రముఖ చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్ఫెక్షన్, మొటిమలు, బొదులు, దద్దుర్లు, చుండ్రు తదితర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. కర్నూలు విశ్వభారతి ఆసుపత్రి నుంచి ప్రముఖ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ హితేష్‌రెడ్డి గుండె జబ్బులకు సంబంధించిన వ్యాధులకు వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9963170177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

మినరల్ వాటర్ ప్లాంటు ప్రారంభం

వల్లూరు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో అభయ ఫౌండేషన్, శివశక్తి సంస్థల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన 250 లీటర్ల సామర్థ్యం గల ఆర్వో ప్లాంటును శుక్రవారం ముఖ్య అతిథులుగా హాజరైన అనంతపురం ఎస్కేయూ ప్రోగ్రామర్ డాక్టర్ పీ చంద్రశేఖర్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే గాయత్రిలు ప్రారంభించారు. కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ నసీమున్నీసా, మదర్ థెరిసా సేవా సమితి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభమైన తిరునాల

వల్లూరు : మండల పరిధిలోని పాపాఘ్ని నగర్ (కట్ట బస్టాపు) వద్ద వెలసిన శ్రీ పాపాఘ్ని వీరాంజనేయస్వామి తిరునాల శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. విశేషపూజలు నిర్వహించారు. రాత్రి వివిధ గ్రామాల భజన బృందాల ఆధ్వర్యంలో భజనలను నిర్వహించారు. శనివారం ఉదయం 9 గంటలకు ట్రాక్టర్ రివర్స్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

ముస్లిం సోదరులకు పోలీసుల ఇఫ్తార్ విందు



విందు వడ్డిస్తున్న ఎస్ఐ మల్లికార్జునరెడ్డి

చక్రాయపేట : రంజాన్ పర్వదినం సందర్భంగా శుక్రవారం సాయంత్రం చక్రాయపేట పోలీసులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ఈ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వైఎస్ఆర్ నేతలు విందులో పాల్గొన్నారు.

సన్మాన్ సేవింగ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : తపాలా శాఖలో ఈనెల 1వ తేదీ నుంచి ప్రవేశపెట్టిన మహిళా సన్మాన్ సేవింగ్ పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రొద్దుటూరు సౌత్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సుశీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక పోస్టాఫీసులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తపాలా శాఖలో ప్రత్యేకంగా మహిళా పెట్టుబడుల్లో భాగస్వామ్యాన్ని పెంచడానికి, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి చిన్న మొత్తాల పొదుపు పథకం ద్వారా ప్రభుత్వం మహిళా సన్మాన్ అనే పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా మహిళలు తక్కువ సమయంలో ఎక్కువ రాబడి పొందేలా సంవత్సరానికి 7.5 శాతం వడ్డీని ఇవ్వనుందన్నారు. ఇందులో కనీస డిపాజిట్ రూ.1000 నుంచి గరిష్టంగా రూ.2లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చన్నారు. ఒక ఖాతా తెరిచిన 3 నెలల తర్వాత మరో ఖాతా తెరుచుకునే వెసులుబాటు ఉందన్నారు. ఈ పథకం కాల పరిమితి రెండేళ్లు మాత్రమేనని, ఈ పథకం కింద వడ్డీని ప్రతి 3 నెలలకు ఒక సారి ఖాతాలో జమ చేయబడుతుందన్నారు.

అంబేడ్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏపీ ప్రభుత్వం

ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : దార్శనికుడు, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నది ఏపీ ప్రభుత్వం ఒక్కటేనని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని స్థానిక క్రాస్ రోడ్డు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నవ్యాంధ్ర మాల మహానాడు రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు కొర్రపాటి శరత్‌బాబు, సుధీర్‌ల ఆధ్వర్యంలో సీకే దిన్నె జడ్పీటీసీ నరేష్ రామాంజులరెడ్డితో కలసి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అంబేడ్కర్ అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలు ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నారంటే అది అంబేడ్కర్ రాసిన రా జ్యాంగం, చేపట్టిన సంస్కరణల చలువేనన్నారు. దేశంలో ఏపీ ప్రభుత్వం మాత్రమే అంబేడ్కర్ ఆశయాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందన్నారు. విజయవాడ నడిబొడ్డున 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి చుట్టూ ఆహ్లాదకరమైన పార్కును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద ఉన్న మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. సోషల్ వెల్ఫేర్ స్టేట్ చైర్మన్ పులి సునీల్‌కుమార్, స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : పట్టణంలోని వైఎస్సార్ సర్కిల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ నాయకులు కోళ్ల భాస్కర్‌రెడ్డి ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్ కోడి రమణ, తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ఫుడ్‌సైన్స్‌అండ్ టెక్నాలజీ కళాశాలలో కళాశాల అసోసియేట్ డీన్ ఎం.ఎస్.భేగ్ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని నగరిగుట్ట సాంఘి సంక్షేమ వసతి బాలుర గృహంలో కడప నెహ్రూ యువ కేంద్రం, స్నేహిత అమృతహస్తం సేవా సమితిల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉపన్యాస, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, హాస్టల్ సిబ్బంది, సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



కమలాపురంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పట్టణంలోని జెఎన్‌టీయూ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డిల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లెలో మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పశు గణాభివృద్ధి శాఖ డైరెక్టర్ రామమల్లేశ్వరరెడ్డి వేడుకలను నిర్వహించారు. ఎంపీపీ వరలక్ష్మి, ఎర్రబల్లె గ్రామ సర్పంచ్ మౌనిక, వైఎస్సార్‌సీపీ నాయ కులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య తెలిపారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అలాగే పెండ్లిమర్రి గ్రామసచివాలయంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్, సర్పంచ్‌లు నాగమల్లారెడ్డి, గంగిరెడ్డిలు అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజరాజేశ్వర్‌రెడ్డి, ఎంఈఓ సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు అన్వేష్, దళితసంఘాల నాయకులు పాల్గొన్నారు.



జమ్మలమడుగులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

వేంపల్లెలో..

వేంపల్లె : మండల వ్యాప్తంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, ఫైర్‌స్టేషన్, శ్రీచైతన్య ఉన్నత పాఠశాల, క్రిష్టియన్‌లైన్ కాలనీలలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో కడప మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ జీఎస్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్‌లు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చెన్నూరు మేజర్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ సిద్దిగారి వెంకట సుబ్బయ్య(కళ్యాణ్) అధ్యక్షతన పార్కులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామసుబ్బారెడ్డి, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



పులివెందులలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్ మధురెడ్డి

ఎర్రగుంట్ల : అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆర్టీపీపీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫౌంటేన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళిలర్పించారు. తర్వాత ఆర్టీపీపీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ మురళీకృష్ణ మాట్లాడారు, పట్టణంలోని నాలుగురోడ్ల కూడలిలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఏపీ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షు డు విజయ్‌శేఖర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానిక వెలుగు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఏపీఎం ఆర్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి నాగసుబ్బరాయుడు, ఎస్ఐ సత్యనారాయణ అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. శంకర్‌నారాయణ, కుళ్లాయప్ప, తరదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక వేల్పుల గ్రామ సచివాలయ సముదాయంలోని డిజిటల్ గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి వైఎస్సార్‌సీపీ మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డితో కలిసి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ఎం.రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, సర్పంచ్ నిర్మల, ఎంపీటీసీ బాబ్‌జాన్, గ్రంథాలయ అధికారి గంగాధరయాదవ్, పంచాయతీ సెక్రటరీ అల్లూరయ్య, వలంటీర్లు, కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

వల్లూరు : వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి, మాజీ సర్పంచ్ బూసిపాటి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను వల్లూరులో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నేతలు బాలచంద్ర, కరుణాకర్, చిట్టిబాబు, ప్రసాద్, విజయ్, ఆనంద్, ప్రవీణ్ పాల్గొన్నారు. అరుంధతివాడలో డేవిస్ సేవా సంస్థ అధ్యక్షుడు ఓబులేసు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీటీసీ సుబ్బరాయుడు, సచివాలయ కన్వీనర్ రవి, వలంటీర్లు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : కడప నగర సమీపంలోని రింగు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహానికి సీకేదిన్నె జెడ్పీటీసీ పి.నరేన్ రామాంజులురెడ్డి పూలమల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, మండల కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్లు గుత్తిరెడ్డి చంద్రహాస్‌రెడ్డి, ప్రసాద్ రెడ్డి, కువైట్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని సమతాదళిత్ యూనిటెడ్ కమిటీ, దళిత సంఘాలు, వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో తాడిపత్రి రహదారిలోని అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించి ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్తకళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మి, పోరెడ్డి మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు. అలాగే సమన మాజ సమితి ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. డీఎస్పీ నాగరాజు, అర్బన్ సీఐ సదాశివయ్య తదితరులు పాల్గొన్నారు.

లింగాల : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఎంపీడీఓ సురేంద్రనాథ్ సిబ్బందితో కలసి ఘనంగా నివాళులర్పించారు.



ఆర్టీపీపీలో అంబేడ్కర్ చిత్రపటానికి నివాలర్పిస్తున్న యూనియన్ నాయకులు



వేముల : అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ లింగాల ఉషారాణి



పులివెందుల : నివాళులర్పిస్తున్న మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, తదితరులు



పెండ్లిమర్రిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య



చెన్నూరులో అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్

అగ్ని ప్రమాదాలను నివారించాలి

కమలాపురం : చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కమలాపురం సబ్ జైలు సూపరింటిండెంట్ గంగాధర్ తెలిపారు. ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జరిగే అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక ఫైర్‌స్టేషన్‌లో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన అగ్ని ప్రమాదాల నివారణ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. అగ్ని ప్రమాదాలు జరిగితే 101కు కాల్ చేస్తే అగ్నిమాపక సిబ్బంది అక్కడి చేరుకుని ఆస్తి, ప్రాణ నష్టాన్ని నివారిస్తారని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఓ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14న ముంబయిలోని విక్టోరియా నౌకలో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు 200 మంది అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఫైటింగ్ చేస్తూ సజీవదహనం అయ్యారన్నారు. ఈ సంఘటనను పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా ఏప్రిల్ 14 నుంచి 20వ తేదీ వరకు అగ్ని మాపక వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు. అనంతరం అగ్ని మాపక పరికరాల ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో అభి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజయ్‌బాబు, అగ్ని మాపక సిబ్బంది పాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : అగ్ని ప్రమాదాలపట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా అగ్నిమాపక కరపత్రాలను సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డితో కలిసి ఆయన విడుదల చేసి మాట్లాడారు. అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర ఇన్‌చార్జి రామకృష్ణ, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపురంలో అగ్ని మాపక పరికరాలను పరిశీలిస్తున్న సబ్‌జైలు సూపరింటెండెంట్ గంగాధర్

వేంపల్లె : అగ్నిమాపక వారోత్సవాలను వేంపల్లె ఫైర్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహించారు. విధినిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుని వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.ఎఫ్.బాషా హాజరై మాట్లాడుతూ ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించినా 101 అనే నెంబర్‌కు సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి ఆఫీసర్ శివకుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : స్థానిక ఫైర్ స్టేషన్‌లో అగ్ని ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలను అగ్నిమాపక అధికారి సత్యంరెడ్డి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డిలు కరపత్రాలను విడుదల చేశారు.

ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలి

వేముల : ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య తెలిపారు. శుక్రవారం వేముల పీహెచ్‌సీ పరిధిలోని వేల్పుల గ్రామంలో ఫీవర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి నిల్వలు ఉన్న నీటి తొట్లలో అబైట్‌ను పిచికారి చేసి మలేరియా, డెంగ్యూ వ్యాధుల కొరకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ వీణాకుమారి, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



తొట్లలో అబైట్‌ను పిచికారి చేయిస్తున్న సిద్ధయ్య

విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

వేంపల్లె : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వేంపల్లె మండలం ఇడుపులపాయ గ్రామంలో ఆయన పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సచివాలయ సెక్రటరీలు, వలంటీర్లు, ఆయా శాఖల అధికారులకు ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగనన్న గోరు ముద్ద, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక వంటి కార్యక్రమాలు సీఎం వైఎస్ జగనన్న అమలు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. రాబోయే ఎన్నికలలో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎంపీ ప్రజలను కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి పౌష్టికాహారం సరిగా అందిస్తున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, సర్పంచ్‌లు చలపతి, శ్రీనివాసులు, మునేష్, డైరెక్టర్ మునీర్ బాషా, ఎంపీటీసీ హనుమంతు, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణతేజ, దర్బార్, అంజి, హుస్సేన్ పీరా, బాబా, చాను, ప్రసాద్, గోపి, హరినాథ్, ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఏఈఈ శ్రీకాత్, ఏపీఓ చంద్రశేఖర్, ఏఓ రాజేంద్రప్రసాద్, హెచ్ఓ రెడ్డయ్య, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌కు ఎంపీ ఘన నివాళి : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి ఎంపీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

'రాజీనామా పై ప్రమాణం చేస్తారా?'

కమలాపురం : 20వ వార్డు కౌన్సిలర్‌గా తాను రాజీనామా చేయలేదని ప్రమాణం చేస్తారా? అని మున్సిపల్ చైర్మన్ మార్పూరి మేరీ నీలం ప్రమీలను ప్రశ్నించారు. శుక్రవారం తన ఛాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 20వ వార్డు కౌన్సిలర్ నీలం ప్రమీల ఈనెల 6వ తేదీ రాజీనామా చేశారని, 11న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లందరూ ఈ రాజీనామాను ఆమోదించారని, అందులో టీడీపీ కౌన్సిలర్లు ఉన్నారని ఆమె స్పష్టం చేశారు. రాజీనామా చేయక పోతే సమావేశానికి ఎందుకు రాలేదని ఆమె ప్రశ్నించారు? అజెండా పత్రం తమ అటెండర్ మీ ఇంటికి తీసుకువస్తే దానిని ఎందుకు తిరస్కరించారన్నారు. మీ స్వహస్తాలతో మీరు రాజీనామా చేసి ఇపుడు తాను రాజీనామా చేయలేదనడం సిగ్గు చేటన్నారు. టీడీపీ లోకి వెళ్లిన మీరు వైఎస్సార్ సీపీ విధానాలు నచ్చడం లేదని, ఎమ్మెల్యేపై అభాండాలు వేయడం తగదన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

చెన్నూరు : 7వ వార్డు బ్రాహ్మణవీధికి చెందిన బి.మురళి అనారోగ్యంతో శుక్రవారం మరణించారు. ఈ విషయాన్ని వైఎస్సార్‌సీపీ సోషల్ మీడి యా కోఆర్డినేటర్ సత్యరాజు వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించినఆయన మృతుని కుటుంబానికి పోచిమరెడ్డి ఛారిటబుల్ ట్రస్టు ద్వారా అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయా న్ని అందించారు.

'బీజేపీని ఇంటికి సాగనంపుదాం'

కడప వైఎస్ఆర్ సర్కిల్: వచ్చే ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపుదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఓబులేసు పేర్కొన్నారు.

శుక్రవారం మోదీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచార భేరీని నగరంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో దళితులకు, మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. ఈ నేపథ్యంలో దేశాన్ని కాపాడుకోవడానికి లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు చంద్ర, చంద్రశేఖర్, నాయకులు వెంకటశివ, కృష్ణమూర్తి, బషీరున్నీషా, కెసీ బాదుల్లా, సావంత్ సుధాకర్, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలి

ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : రాష్ట్ర సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి గడపకూ సంక్షేమపథకాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జగనన్నే మా భవిష్యత్తు.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా వలంటీర్లకు, సచివాలయ కన్వీనర్లకు ఆయన సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. వైఎస్సార్ సీపీకి వలంటీర్లు, కార్యకర్తలే కీలకమన్నారు. ప్రతి సంక్షేమ పథకం వలంటీర్ల ద్వారానే ప్రతిఇంటి గడపకు చేరుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి వారి అభిప్రాయం తీసుకుని వారి ఇంటికి స్టిక్కర్లు అతికించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ ఇన్‌చార్జి ఎం సురేంద్రనాథ్‌రెడ్డి, జేడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ జెక్కు చెన్నకృష్ణారెడ్డి, వలంటీర్లు పాల్గొన్నారు.



పులివెందులలో పథకాలను వివరిస్తున్న వైసీపీ నాయకులు

పులివెందుల టౌన్/రూరల్ : పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీ, క్రిష్టియన్‌లైన్, నగరిగుట్ట ప్రాంతాలలో నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, కౌన్సిలర్లు కోడి రమణ, పార్నపల్లె కిశోర్, లక్ష్మీప్రసన్నలు ప్రతి ఇంటికి వెళుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూనే సంక్షేమ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. అలాగే మండల పరిధిలోని ఇ.కొత్తపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ నాయకులు భాస్కర్‌రెడ్డి, ఓబుళరెడ్డి, కొమ్మా మల్లేశ్వరరెడ్డి, రఫీ, వలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చాగలేరు గ్రామంలో ఆయన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా వెంకటనారాయణ, సర్పంచ్ అర్జున్, మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖరరెడ్డి, మల్‌రెడ్డి, గ్రామ నాయకులు రెడ్డయ్య, మోహన్ రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరు : గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బాలచంద్ర, పార్టీ నేతలు ప్రవీణ్, కరుణాకర్, చిట్టిబాబు, ఆనంద్, ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : సచివాలయం-1, 2, గురిజాల, చవ్వారిపల్లె గ్రామాల్లో శుక్రవారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, బషీర్, మధుసూదన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, సురేష్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

లింగాల : లింగాలలోని మసీదులో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖర రెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.